RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 02 సంచిక 458 శుక్రవారం 06 జూన్ 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana



## విద్యావిధానంలో మార్పులు

మూస పద్ధతి విద్యాబోధనకు స్వస్తి

భిన్నంగా బోధించేలా టీచర్లకు శిక్షణ

ఆకర్షించేలా...అర్ధమయ్యేలా బోధన

బోధనాపరికరాలు ఉపయోగించేలా చర్యలు

బోధనా పద్ధతులు, ఎన్‌రోల్‌మెంట్‌పై

విద్యాశాఖ ప్రత్యేక దృష్టి



కేవలం బ్లాక్‌బోర్డుపై సుద్దముక్కతో పాఠాలు చెప్పకుండా అవసరమైన చోట బోధనోపకరణాలను ఉపయోగించి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధనా పద్ధతులను అమలుచేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా పద్ధతులు, ఎన్‌రోల్‌మెంట్‌పై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. విడతల వారీగా ఉపాధ్యాయులు, ఎంఈవోలకు శిక్షణ ఇస్తోంది. ఇప్పటికే ఉపాధ్యా యుల శిక్షణ పూర్తి కాగా, ప్రస్తుతం ఎంఈవోల శిక్షణ కొనసాగుతోంది. త్వరలో ప్రతీజిల్లా నుంచి బెస్ట్ ప్రాక్టీసెస్ టీచర్లను ముగ్గు రి చొప్పున ఎంపిక చేసి సదస్సును నిర్వహించనున్నారు.

హైదరాబాద్, జూన్ 5 పాఠ్యపుస్తకంలో ఉన్నది ఉన్న ట్లుగా బోధించే మూసపద్ధతి బోధనకు ఉపాధ్యాయులు స్వస్తి పలుకనున్నారు. వినూత్న పద్ధతుల్లో ఇకనుంచి విద్యార్థులకు బోధించనున్నారు. ఈ విద్యాసంవత్సరం నుంచి బోధనా పద్ధతుల్లో విద్యా శాఖ మార్పులు తీసుకురానుంది. అందుకు ఉపాధ్యాయులను సంసిద్ధం చేసింది. గతంలో కంటే పూర్తి భిన్నంగా తరగతి గదుల్లో విద్యార్థులకు బోధించే లా ఇటీవల టీచర్లకు ఉన్నతాధికారులు శిక్షణ ఇచ్చారు.పుస్తకంలోని పాఠాన్ని ఏదో మొక్కుబడిగా చెప్పేశామని కాకుండా ఉపాధ్యాయులు సరికొత్త పద్ధతులను అమలుచేయాలని ఆదేశించారు. వీలైతే ఆటాపా టలతో బోధించాలని సూచించారు. పిల్లవాడిని ఆకర్షించేలా, సులువుగా అర్థమయ్యేలా బోధనా పద్ధతులను అవలంబించాలని పేర్కొన్నారు. ఆక్టివిటీస్ బేస్‌గా విద్యాబోధన ద్వారా విద్యార్థులకు సులువుగా అర్థమవ్వడమే కాకుండా ఎక్కువ కాలం గుర్తుండి పోతుంది.ఇందుకు టీచర్ పాఠాలు చెప్పేటప్పుడు విద్యార్థులను ఇన్‌వాల్వ్ చేయాలని

మిగతా 2లో

## ఉద్యోగులకు 2 డీఏలు

ఒకటి ఇప్పుడు.. మరొకటి వచ్చే ఏప్రిల్‌లో

ట్రస్ట్ ద్వారా ఉద్యోగులకు ఆరోగ్యశ్రీ సేవలు

ప్రతినెల 700 కోట్ల బిల్లుల చెల్లింపు

ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి మన్మోహన్ పేరు

33,194 కోట్లతో రోడ్ల అభివృద్ధి

మంత్రివర్గ సమావేశంలో వివరాలు వెల్లడించిన మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్, జూన్ 5:

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు రెండు డీఏలు ఇవ్వాలని నిర్ణయించింది. ఒక కరువు భత్యాన్ని(డీఏ) వెంటనే, మరొక డీఏను వచ్చే ఏప్రిల్‌లో ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభమైన సమావేశం రాత్రి 9.30 గంటల వరకు కొనసాగింది. ఐదు గంటల పాటు జరిగిన ఈ భేటీలో ఉద్యోగ సంఘాల డిమాండ్లతో పాటు పలు అంశాలపై చర్చించారు. సమావేశం అనంతరం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాబినెట్ నిర్ణయాలను మీడియాకు తెలియజేశారు. ఉద్యోగుల

మిగతా 2లో



2

## ప్లాస్టిక్ అంతం... ఈ ఏడాది నినాదం

సిందూరం మొక్కను నాటిన ప్రధాని మోది



2

## ఈవీఎంలను తారుమారు చేశారు..

బ్యాలెట్ ఓటింగ్ ప్రవేశపెట్టాలి: బీఎస్పీ అధినేత్రి మాయావతి

## హైదరాబాద్‌లో రఫేల్ ప్రధాన భాగాల తయారీ!

ఫ్రాన్స్ సంస్థ... టాటా కెంపెనీ మధ్య కుదిరిన ఒప్పందం

టీఏఎస్ఎల్‌లో తయారికి ఒప్పందం

సైనిక అవసరాలకు ఉపయోగం

2028 ఆర్థిక సంవత్సరం నాటికి విడిభాగాల ఉత్పత్తి



హైదరాబాద్:

మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంలో మరో కీలక ముందడుగు పడింది. భారత వైమానిక దళంలో కీలకంగా వ్యవహరిస్తున్న రఫేల్ యుద్ధవిమానాల తయారీకి సంబంధించి టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్, ఫ్రాన్స్‌కు చెందిన రఫేల్ మాతృ సంస్థ డసో ఏవియేషన్ సంస్థల మధ్య కీలక ఒప్పందం కుదిరింది. రఫేల్ యుద్ధ విమానాలకు చెందిన ప్రధాన భాగాలు హైదరాబాద్‌లో తయారు చేయాలని రెండు సంస్థలు ఒప్పందానికి వచ్చాయి. రఫేల్ ఎయిర్ క్రాఫ్ట్ విడిభాగాలు ఫ్రాన్స్‌కు వెలుపల తయారు కావడం ఇదే మొదటిసారి. ఏరోస్పేస్ రంగంలో భారత్ గణనీయమైన అభివృద్ధి సాధిస్తోందని చెప్పడానికి తాజా ఒప్పందాన్ని ఓ ఉదాహరణగా చెప్పవచ్చు. హైదరాబాద్‌లోని టీఏఎస్ రఫేల్ ప్రధాన భాగాలను తయారుచేయనుంది. యుద్ధ విమానాల తయారీలో మరింత వేగం పెంచేందుకు ఈ ఒప్పందం దోహదపడనుంది. 2028 ఆర్థిక సంవత్సరం నాటికి ఎయిర్‌క్రాఫ్ట్ విడిభాగాలను ఉత్పత్తి చేసే లక్ష్యంతో టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సంస్థ ఏర్పాట్లు చేయనుంది.నెలకు 2 ఫ్యూజ్‌లేజ్‌లు ఉమ్మడి సంస్థ అందించనుంది.భారత్‌లో

## సికింద్రాబాద్‌కు సమ్మర్ ట్రైన్స్

తిరుగు ప్రయాణలతో రద్దీగా రైల్వేస్టేషన్లు

దక్షిణ మధ్య కీలక నిర్ణయం

అందుబాటులోకి 16 ప్రత్యేక రైళ్లు

రద్ది నివారించేందుకు

చర్లపల్లి నుంచి మరికొన్ని ట్రైన్లు



హైదరాబాద్,

వేసవి సెలవుల చివరి దశకు చేరాయి. ఈ నేపథ్యంలో స్వస్థలాలకు వెళ్లిన ప్రజలు తిరిగి నగరాలకు పయనమవుతుండటంతో రైల్వే స్టేషన్లలో రద్దీ గణనీయంగా పెరిగింది. ప్రయాణికుల అసౌకర్యాన్ని తగ్గించేందుకు దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ రద్దీని దృష్టిలో ఉంచుకొని.. అనేక ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు అధికారులు ప్రకటించారు. జూన్‌లో 150 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. దక్షిణ మధ్య రైల్వే ప్రకటించిన వివరాల ప్రకారం.. దీనిలో సికింద్రాబాద్ – కాకినాడ టౌన్ మధ్య మొత్తం 16 ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తెచ్చారు. ఈ రైళ్లు రెండు నెలల పాటు నడపబడతాయి.సికింద్రాబాద్ నుంచి కాకినాడ టౌన్‌కు వెళ్లే ప్రత్యేక రైలు (నంబర్ 07041) ప్రతి గురువారం రాత్రి 10:40 గంటలకు బయలుదేరి.. మరుసటి రోజు శుక్రవారం ఉదయం 10:45 గంటలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది. ఈ రైలు జూన్ 12, జూన్ 19, జూన్ 26వ తేదీల్లో నడుస్తుంది. మళ్లీ జులై నెలలో.. జూలై 3, జులై 10, జులై 17, జులై 24, జులై 30 తేదీలలో సేవలు అందిస్తుంది.కాకినాడ టౌన్ నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లే ప్రత్యేక రైలు ప్రతి శుక్రవారం

మిగతా 2లో

## డీజీపీపై ఎన్‌హెచ్‌ఆర్సీ ఆగ్రహం

రాజేంద్రనగర్ పీఎస్‌లో యువకుడి మరణంపై నోటీసులు

పోలీసుల వేధింపుల కారణంగా యువకుడి మృతి

2 వారాల్లో నివేదిక ఇవ్వాలని డీజీపీకి ఎన్‌హెచ్ఆర్సి ఆదేశాలు




2

## విద్యార్థుల ఆత్మహత్యలపై ఎన్‌సీపీసీఆర్ సీరియస్

ఆత్మహత్యల నివారణకు చర్యలు తీసుకోవాలి

గురుకులంలో వార్డెన్లను, కౌన్సెలర్లను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశం




2

## మావోయిస్టులకు బిగ్ షాక్

ఎన్‌కౌంటర్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ మృతి

స్వస్థలం ఏలూరు జిల్లా చింతలపూడి మండలానికి చెందిన ప్రగడవరం



2

మన ప్రజాప్రతినిధి

శుక్రవారం 06-06-2025

## హైదరాబాద్‌లో రఫేల్ ప్రధాన భాగాల తయారీ!

తమ ఉత్పత్తిని బలోపేతం చేయడంలో ఇది నిర్ణయాత్మక అడుగని డసో ఏవియేషన్ ఛైర్మన్ అండ్ సీఈవో ఎరిక్ ట్రాపియర్ తెలిపారు. భారత రక్షణ రంగంలో తమ సేవలను విస్తరిస్తున్నందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయం రఫేల్ విస్తరణకు మరింత దోహదం చేస్తుందని, అంతేకాకుండా నాణ్యమైన సేవలు అందిస్తూ సైనిక అవసరాలను తీర్చేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్ ఏరో హబ్‌గా మారుతోంది!: భారత రక్షణ రంగ చరిత్రలో ఈ ఒప్పందం ఓ మైలురాయిగా నిలుస్తుందని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెట్ సీఎండీ సుకరన్ సింగ్ తెలిపారు. డసో ఏవియేషన్ సంస్థతో చేసుకున్న ఈ ఒప్పందం టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సామర్థ్యాలను గుర్తు చేస్తుందని అన్నారు. భారతదేశ వైమానిక వ్యవస్థ అభివృద్ధి, పురోగతిని ఈ ఒప్పందం ప్రతిబింబిస్తుందని అన్నారు. ఇప్పటికే టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ఎయిర్ బస్, బోయింగ్ కంపెనీల విడి భాగాలు తయారు చేస్తోంది.

## ప్లాస్టిక్ అంతం...ఈ ఏడాది నినాదం

న్యూఢిల్లీ: ఇవాళ ప్రపంచ పర్యావరణ దినోత్సవం. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ ఢిల్లీలోని తన నివాసంలో సిందూరం మొక్కను నాటారు. గుజరాత్‌లోని కుచ్‌కు చెందిన తల్లులు, సోదరీమణులు ఈ మొక్కను తనకు గిఫ్ట్‌గా ఇచ్చినట్లు ఆయన తెలిపారు. 1971లో ఇండియా, పాకిస్థాన్ మధ్య యుద్ధం సమయంలో ఆ మహిళలు అసాధారణ సాహసాన్ని, దేశభక్తిని చాటినట్లు మోదీ తెలిపారు. సోషల్ మీడియా అకౌంట్‌లో మోదీ .. సిందూరం మొక్క నాటిన వీడియోను, ఫోటోలను పోస్టు చేశారు. దేశ మహిళల ధైర్యానికి, ప్రేరణకు గుర్తుగా సిందూరం మొక్క నిలుస్తుందన్నారు. ఢిల్లీలోని 7 లోక్ కళ్యాణ్ మార్గ్‌లో ఉన్న నివాసంలో మోదీ ఆ మొక్కను నాటారు. పెహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన మిలిటరీ చర్యకు ఆపరేషన్ సిందూర్ పేరు పెట్టిన విషయం తెలిసిందే. భారతీయ మహిళలు సంప్రదాయ రీతిలో తమ నుదుటికి సిందూరం పెట్టుకుంటారు. ఇది తమ సౌభాగ్యంగా భావిస్తారు. భారతీయ సంప్రదాయంలో సింధూరానికి మతపరమైన, ఆచారపరమైన విశిష్టత ఉన్నది. తన వీడియో సందేశంలో .. గ్లోబల్ క్లైమేట్ గురించి కూడా మోదీ ప్రస్తావించారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణకు అన్ని దేశాలు ఆత్మపరిశీలిన చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడమే ఈ యేటి పర్యావరణ నినాదం అని తెలిపారు. గత నాలుగైదు ఏళ్ల నుంచి ఇండియా దీనిపై పనిచేస్తున్నట్లు చెప్పారు.

## మావోయిస్టుకు బిగ్ షాక్

హైదరాబాద్, జూన్ 5

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ నేషనల్ పార్క్‌లో పోలీసులు నిర్వహించిన ఆపరేషన్‌లో సెంట్రల్ కమిటీ సభ్యుడు,, 40 లక్షల రూపాయల రివార్డు కలిగిన నక్సల్ సుధాకర్ హతమయ్యాడు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో భద్రతా దళాలు, నక్సలైట్‌ల మధ్య ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. గురువారం నాడు పోలీసు అధికారులు ఈ సమాచారం అందించారు. జిల్లాలోని నేషనల్ పార్క్ ప్రాంతంలో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని పోలీసు అధికారులు తెలిపారు. మావోయిస్టుల పెద్ద క్యాడర్ ఉన్నారన్న సమాచారం మేరకు భద్రతా దళాల సంయుక్త బృందం నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌కు వెళ్లిందని అధికారులు తెలిపారు. భద్రతా దళాల సిబ్బంది ఆ ప్రాంతంలో ఉండగా, ఈ రోజు ఉదయం భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయని ఆయన చెప్పారు. ఈ విషయంలో మరిన్ని వివరాలు సేకరిస్తున్నామని అధికారులు తెలిపారు. ఎదురుకాల్పుల్లో 40 లక్షల రూపాయల రివార్డు కలిగిన నక్సల్ సుధాకర్ హతమయ్యాడని ఆయన చెప్పారు. సుధాకర్ అసలు పేరు తెంటు లక్ష్మి నరసింహాచలం. ఈయన గౌతమ్, సుధాకర్, ఆనంద్, చంటి బాలకృష్ణ, రామరాజు, ఆర్‌ఆర్, అవింద్, సోమన్న పేర్లతో తిరుగుతుంటేవాడు. 30 ఏళ్ల క్రితం ఉద్యమబాటపట్టారు. ఆయన స్వస్థలం పశ్చిమగోదావరి జిల్లాలోని చింతలపూడి మండలానికి చెందిన ప్రగడవరం. ప్రస్తుతం ఇతని వయసు 66ఏళ్లు.

## ఈవీఎంలను తారుమారు చేశారు..

లక్నో: బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధినేత్రి మాయావతి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉత్తరప్రదేశ్‌లో బీఎస్పీ అభ్యర్థుల గెలుపును అడ్డుకునేందుకు ఈవీఎంలను తారుమారు చేశారని ఆరోపించారు. అలాగే బ్యాలెట్ పేపర్ ఓటింగ్‌ను తిరిగి ప్రవేశపెట్టాలని మరోసారి డిమాండ్ చేశారు. లక్నోలో మీడియా సమావేశంలో మాయావతి మాట్లాడారు. 'ఈవీఎంలు నమ్మదగినవి కావు. బ్యాలెట్ పేపర్ల ద్వారా ఎన్నికలు నిర్వహిస్తే బీఎస్పీ గెలుస్తుంది. ప్రస్తుత ప్రభుత్వం ఈ మార్పును అనుమతించదు. ఎందుకంటే వారు ఈ వ్యవస్థ నుంచి ప్రయోజనం పొందుతారు' అని విమర్శించారు. కాగా, దళితులు, అణగారిన వర్గాలలో బీఎస్పీకి బలమైన మద్దతు ఉందని మాయావతి తెలిపారు. అయితే తమ పార్టీని బలహీనపరిచేందుకు అధికార, ప్రతిపక్ష పార్టీలు క్రమపద్ధతిలో పనిచేస్తున్నాయని, కుట్రలకు పాల్పడుతున్నాయని ఆమె ఆరోపించారు. కొత్త పార్టీల ఏర్పాటుతో ఈ వర్గం ప్రజలను విభజించి వారిని తప్పుదారి పట్టించడమే వారి ఏకైక లక్ష్యమని విమర్శించారు. మరోవైపు పహల్గామ్ ఉగ్రదాడిపై మాయావతి స్పందించారు. దేశ సరిహద్దులు సురక్షితంగా లేవని ఆరోపించారు. అందుకే ఇలాంటి ఉగ్రవాద దాడులు జరుగుతున్నాయని తెలిపారు. మూలకారణాన్ని పరిష్కరించడానికి బదులుగా, రాజకీయ పార్టీలు ఇప్పుడు పహల్గామ్ సంఘటనను తమ ప్రయోజనం కోసం రాజకీయం చేస్తున్నాయని ఆమె మండిపడ్డారు.

## ఉద్యోగులకు 2 డీఏలు

డిమాండ్లపై మే 6న ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారుల కమిటీ నివేదికను సమర్పించిందని తెలిపారు. ఉద్యోగులు ఇచ్చిన 57 డిమాండ్లను పరిశీలించిన మంత్రివర్గం.. అధికారుల కమిటీ నివేదిక ప్రకారం కొన్ని అంశాలను ఆమోదించగా, మరికొన్నింటిని పరిశీలనకు స్వీకరించిందని వెల్లడించారు. ప్రధానంగా డీఏ గురించి ఉద్యోగ సంఘాలు ఎదురు చూస్తున్నాయన్నారు. ఈ డీఏల చెల్లింపు వల్ల ప్రభుత్వంపై పడే ఆర్థిక భారాన్ని లెక్కించి, రెండు డీఏలు ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. 2023 జనవరి 1 నుంచి బకాయి ఉన్న డీఏల్లో ఒకదాన్ని వెంటనే చెల్లిస్తామన్నారు. అప్పటి నుంచి బకాయి పడిన సొమ్మును 28 వాయిదాల్లో చెల్లిస్తామని తెలిపారు. మరో డీఏను వచ్చే ఏప్రిల్‌లో ప్రకటించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఉద్యోగులు హెల్త్ కార్డులు ఇవ్వాలని అడుగుతున్నారు. ఈ పథకం కోసం ప్రతి ఉద్యోగి రూ.500 చొప్పున ఇవ్వాలని, ఏడాది పాటు వాళ్లు జమ చేసిన సొమ్ముకు సమానంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇవ్వాలని నిర్ణయించాం. ఇందుకోసం ఒక ట్రస్టును ఏర్పాటు చేస్తాం. దానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చైర్మన్‌గా ఉంటారు. అధికారులు, ఉద్యోగుల నుంచి కొంత మంది చొప్పున ట్రస్టులో సభ్యులుగా ఉంటారు. ఉద్యోగులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా.. ఈ ట్రస్టు ద్వారా సేవలు అందిస్తారు. గత ప్రభుత్వం ఉద్యోగుల బిల్లులను పెండింగ్‌లో పెట్టింది. ఈ బిల్లులను క్లియర్ చేయడానికి ప్రతి నెలా రూ.700 కోట్లు తగ్గకుండా చెల్లించాలని నిర్ణయించాం. బిల్లుల బకాయిలను నెలవారీగా క్లియర్ చేస్తారు. ఉద్యోగ సమస్యల పరిష్కారానికి జాయింట్ స్టేట్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని, ఉద్యోగ సంఘాలకు గుర్తింపు ఇవ్వాలని నిర్ణయించాం. జీవో 317లో ఇంకా కొన్ని విభాగాలను చేర్చాలని నిర్ణయం తీసుకున్నాం. సచివాలయంలో ఉద్యోగుల కోటా 12.5 శాతం ఉండాలని కోరారు. దీనికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మెడికల్ ఇన్‌వాలిడేషన్ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. దానిని కూడా ఆమోదించాం. రిటైర్డ్ ఉద్యోగులను మళ్లీ విధుల్లోకి తీసుకోకూడదని నిర్ణయించాం. గ్రామ పంచాయతీ కార్యదర్శుల క్యాడర్‌ను పంచాయతీ గ్రేడింగ్ ప్రకారం చేయాలని నిర్ణయించాం. డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీల సమావేశాలను రెగ్యులర్‌గా నిర్వహించాలని కోరారు. దానికి ఆమోదం తెలిపాం. ఎన్నికల సమయంలో బదిలీ చేసిన అధికారులను పాత స్థానాలకు పంపాలని నేతలు కోరారు. దానికీ సమ్మతించాం. జిల్లా పరిషత్‌లకు సంబంధించి కారుణ్య నియామకాలను చేపట్టాలని నిర్ణయించాం. నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అంగన్‌వాడీ టీచర్ల రిటైర్మెంట్ ప్రయోజనాలను రూ.2 లక్షలకు పెంచేందుకు సమ్మతి తెలిపింది. ఉద్యోగుల వాహన అద్దెలను వెంటనే క్లియర్ చేయాలని, ఇచ్చే ధరను పెంచాలని నిర్ణయించాం. ఉద్యోగుల సమస్యలతో పాటు ఇతర అంశాలపైనా క్యాబినెట్ భేటీలో చర్చించాం. భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెంలో ఉన్న ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ వర్సిటీకి తెలంగాణకు ఇవ్వడానికి సహకరించిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు పెట్టాలని క్యాబినెట్ నిర్ణయించింది. స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రమాద బీమా పథకం అమలు కోసం రూ.38.5 కోట్లను స్త్రీ నిధికి కేటాయించాలని నిర్ణయించాం. బీమా కంపెనీలకు ప్రీమియం చెల్లించకుండా నేరుగా స్త్రీ నిధి ద్వారా 385 మంది బాధిత కుటుంబాలకు ప్రమాద బీమా పరిహారం అందించాలని మంత్రివర్గం నిర్ణయించింది. రాష్ట్రంలో ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు, గ్రామం నుంచి మండలానికి బీటీ రోడ్డు, మండలం నుంచి జిల్లాకు డబుల్ రోడ్డు, జిల్లా కేంద్రం నుంచి రాజధానికి నాలుగు లేన్ల రోడ్లు వేయాలని నిర్ణయించాం. ఆర్‌అండ్‌బీ పరిధిలో 5190 కిలోమీటర్లు, పంచాయతీరాజ్ పరిధిలో 7947 కి.మీ.. మొత్తం 13137 కి.మీ. రోడ్లను అభివృద్ధి చేయాలని నిర్ణయం తీసుకున్నాం. పంచాయతీరాజ్ రోడ్లకు రూ.16,780 కోట్లు, ఆర్‌అండ్‌బీ రోడ్లకు రూ.16,414 కోట్లను వెచ్చిస్తాం. హ్యామ్ విధానంలో రెండేళ్లలో నిర్మాణంతో పాటు 15 ఏళ్ల పాటు నిర్వహణ కూడా ఏజెన్సీలకే ఇచ్చేలా నిర్ణయం జరిగింది. పార్లమెంట్ ఒక యూనిట్‌గా లేదా ఉమ్మడి జిల్లాల వారీగా ఒక్కో జిల్లా ఒక్కో ప్యాకేజీగా విభజించి రోడ్లను అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. రాష్ట్రంలో సన్న ధాన్యాన్ని పండించే రైతులను ప్రోత్సహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. సన్నాలకు బోనస్‌తో రైతులకు లబ్ధి చేకూరిందని, సన్న వడ్లకు బోనస్‌ను కొనసాగించాలని మంత్రివర్గం నిర్ణయించింది. హైదరాబాద్ సిటీలో మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టుకు సంబంధించి 86.1 కిలోమీటర్ల రైల్వే లైన్ నిర్మాణాన్ని రూ.19,579 కోట్లతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌తో చేపట్టాలని నిర్ణయించాం. కారిడార్-1లో శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి ఫ్యూచర్ సిటీ వరకు 39.6 కి.మీ.బీ కారిడార్-2లో జూబ్లీ బస్ స్టేషన్ నుంచి మేడ్చల్ వరకు 24.5 కి.మీ.బీ కారిడార్-3లో జూబ్లీ బస్ స్టేషన్ నుంచి శామీర్‌పేట్ వరకు 22 కి.మీ. నిర్మాణం చేయనున్నాం.

## డీజీపీపై ఎన్‌హెచ్‌ఆర్సీ ఆగ్రహం

హైదరాబాద్, జూన్ 5 : తెలంగాణ డీజీపీ జితేందర్‌పై జాతీయ మానవ హక్కుల కమిషన్(ఎన్‌హెచ్‌ఆర్సీ) సీరియస్ అయింది. రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో ఓ యువకుడి మరణాన్ని సుమోటోగా స్వీకరించిన ఎన్‌హెచ్‌ఆర్సీ డీజీపీకి గురువారం నోటీసులు జారీ చేసింది. వివరాల్లోకి వెళ్తే.. తన భార్యతో ఉన్న గొడవల నేపథ్యంలో ఆ టోడ్రైవర్ గత మే 13న రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు. పోలీసులు మొ దట దంపతులిద్దరికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆ తర్వాత బాధిత యువకుడిని ప్రత్యేక సెల్‌లోకి తీసుకెళ్లి లాఠీలు, బెల్టులతో తీవ్రంగా కొట్టారని బాధిత కుటుంబీకు లు చెప్పారు. ఆ తర్వాత అతను స్టేషన్ నుంచి బయటకు రావడంతోనే వాంతు లు చేసుకొని తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. దీంతో కుటుంబసభ్యులు దగ్గరలోని దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. మే 14న మీడియాలో వచ్చిన కథనాలు, వార్తల ఆధారంగా జాతీయ మానవహక్కుల కమిషన్ సుమోటోగా స్వీకరించింది. నిజాలు నిగ్గు తేల్చేందుకు డీజీపీ జితేందర్‌కు నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లోగా పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని కోరింది.

## ఎన్‌సీపీసీఆర్ ఆగ్రహం

హైదరాబాద్, జూన్ 5 రాష్ట్రంలోని గురుకులాల్లో విద్యార్థుల ఆత్మహత్యలపై నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ ఆగ్రహం వ్యక్తంచేసింది. విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు చర్యలు చేపట్టాలని, అన్ని గురుకులాల్లో వార్డెన్లను, కౌన్సెలర్లను నియమించాలని స్పష్టంచేసింది. స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణవ్యాప్తంగా గురుకులాల్లో గత ఏడాదిన్నర కాలంలోనే అనేక మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని, అందుకు ప్రధాన కార ణం గురుకులాల్లో అమలు చేస్తున్న టైం టేబులేనని రాష్ట్రానికి చెందిన ఒకరు ఎన్‌సీపీసీఆర్‌కు ఫిర్యాదు చేశారు. అవిశ్రాంతమైన టైంటేబుల్ మూలంగా విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఫలితంగానే ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆ ఫిర్యాదులో వెల్లడించారు. మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు ప్రతీ గురుకులంలో కౌన్సెలర్‌ను నియమించాలని, అదేవిధంగా పర్యవేక్షణ కోసం వార్డెన్లను నియమించేలా చూడాలని ఎన్‌సీపీసీఆర్‌కు ఆ ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు. గురుకులాల్లో చోటుచేసుకున్న విద్యార్థుల ఆత్మహత్యలు, తదితర అంశాలకు సంబంధించిన ఆధారాలను కమిషన్‌కు అందజేశారు. ఆయా అంశాలను పరిశీలించిన నేషనల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిషన్ తాజాగా స్పందించింది. విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు అన్ని గురుకులాల్లో కౌన్సెలర్లను, వార్డెన్లను నియమించాలని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని ఆదేశించింది.

## విద్యావిధానంలో మార్పులు

అధికారులు సూచించారు. కేవలం బ్లాక్‌బోర్డుపై సుద్దముక్కతో పాఠాలు చెప్పకుండా అవసరమైన చోట బోధనోపకరణాలను ఉపయోగించి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధనా పద్ధతులను అమలుచేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా పద్ధతులు, ఎన్‌రోల్‌మెంట్‌పై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. విడతల వారీగా ఉపాధ్యాయులు, ఎంఈవోలకు శిక్షణ ఇస్తోంది. ఇప్పటికే ఉపాధ్యా యుల శిక్షణ పూర్తి కాగా, ప్రస్తుతం ఎంఈవోల శిక్షణ కొనసాగుతోంది. త్వరలో ప్రతీజిల్లా నుంచి బెస్ట్ ప్రాక్టీసెస్ టీచర్లను ముగ్గు రి చొప్పున ఎంపిక చేసి సదస్సును నిర్వహించనున్నారు. ఒకవైపు తల్లిదండ్రులకు ప్రభుత్వ బడులపై నమ్మకం సన్నగిల్లడం, మరోవైపు ప్రైవేట్ బడులు ఆకర్షిస్తుండటంతో సర్కారు బడుల్లో ఎన్‌రోల్‌మెంట్ ప్రతిఏటా పడిపోతోంది. చదువుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా నిధులు ఖర్చుచేస్తున్నా ఎన్‌రోల్‌మెంట్ పడిపోతుండటంతో ప్రభు త్వ స్కూళ్ల మనుగడ ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్రంలో 42,900బడులుంటే అందులో 30,022 (70 శాతం) ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వీటిలో ఎన్‌రోల్‌మెంట్ కేవలం 27.8లక్షలు (38.11 శాతం విద్యార్థులు) మాత్రమే ఉన్నారు. ఇక ప్రైవేట్ స్కూళ్లు 12,125 (28.26 శాతం) ఉండగా, వీటిలో మాత్రం 44.31లక్షలు (60.75 శాతం) మంది విద్యార్థులున్నారు. గత ఆరేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్య క్రమంగా తగ్గుతుంటే..ప్రైవేట్ స్కూళ్ల లో పెరుగుతోంది. దీంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులకు కోత పడుతోంది. సమగ్రశిక్ష ప్రాజెక్టు కింద రాష్ట్రాలకు కేంద్రం నిధులిస్తోంది. అయితే వీటిని సకాలంలో వివిధ కార్యక్రమాలకు ఖర్చుచేయాల్సి ఉం టుంది. వాటిని ఖర్చు చేయకుంటే నిధుల్లో కేంద్రం కోత విధిస్తుంది. 2025 విద్యాసంవత్సరం నుంచి ప్రత్యే క కార్యాచరణ తీసుకున్న విద్యాశాఖ అటు ప్రభుత్వ బడుల్లో ఎన్‌రోల్‌మెంట్ పెంచేందుకు, వినూత్న పద్ధతుల్లో బోధించేందుకు ప్రణాళికలు రచించింది. జూన్ 6 నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఉపాధ్యాయులు, అధికారులు, అమ్మ ఆదర్శపాఠశాలల కమిటీలు, స్థానిక ప్రజాప్రతినిధులు ఇందులో పాల్గొని బడీడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించనున్నారు. ప్రతీ బడిలో ఎన్‌రోల్‌మెంట్ సంఖ్య పెంచేలా ఉపాధ్యాయులు, ఎంఈవోలు కృషిచేయాలని ఆదేశించారు. అంతేకాకుండా ఈ విద్యాసంవత్సరం నుంచి జిల్లాకు 30 చొప్పున ప్రీప్రైమరీ తరగతులు సైతం ప్రారంభించాలని విద్యాశాఖ ఇప్పటికే భావించింది. అయితే వీటికి సంబంధించిన ఉత్వర్వులు జారీ కావాల్సి ఉంది.

## సికింద్రాబాద్‌కు సమ్మర్ ట్రైన్స్

ఉదయం 6:55 గంటలకు బయలుదేరి.. శనివారం ఉదయం 07:00 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైలు జూన్ 13 నుంచి ప్రతీ శుక్రవారం బయలుదేరుతుంది. ఆగస్టు1న చివరి ట్రిప్ వేయనుంది. ఈ ప్రత్యేక రైళ్లు నల్లగొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లె, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట వంటి ప్రధాన స్టేషన్లలో ఆగుతాయి. ఈ రైళ్లలో ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ కోచ్‌లతో పాటు ఇతర తరగతుల బోగీలు కూడా అందుబాటులో ఉంటాయిప్రస్తుతం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. చాలా వరకు ట్రౌన్లను చర్లపల్లి టెర్మినల్‌కు మార్చారు. అయితే ఈ కాకినాడ టౌన్ ప్రత్యేక రైలును మాత్రం సికింద్రాబాద్ నుంచి బయలుదేరుతుందని అధికారులు తెలిపారు.

చర్లపల్లి స్టేషన్ నుంచి మరికొన్ని ట్రైన్స్..


హైదరాబాద్ నగరానికి నాలుగవ అతి పెద్ద రైల్వే టెర్మినల్‌గా చర్లపల్లి అభివృద్ధి చేయబడింది. సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి స్టేషన్లలో రద్దీని తగ్గించడానికి, చర్లపల్లి నుంచి రైళ్లు నడపడం ప్రయాణికులకు, ముఖ్యంగా నగర తూర్పు ప్రాంత ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. ఇక్కడ నుంచి కూడా ప్రత్యేక ట్రైన్స్ జన్ 6వ తేదీ నుంచి అందుబాటులోకి రానున్నాయి. విశాఖపట్నం టు చర్లపల్లి మార్గంలో ఎనిమిది రైళ్లు జూన్ 6 (శుక్రవారం) నుండి జూలై 25 వరకు సేవలందిస్తాయి. చర్లపల్లి టు విశాఖపట్నం రైలు తిరుగు ప్రయాణంలో ఎనిమిది రైళ్లు జూన్ 7 నుండి జూలై 26 వరకు అందుబాటులో ఉండనున్నాయి. విశాఖ-చర్లపల్లి మధ్య ప్రత్యేక రైళ్లు.. రైల్వే ప్రచారం లేక ఖాళీగానే ప్రయాణంఈ ప్రత్యేక రైళ్లు ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలకు వెళ్లే ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. ఇప్పటికే విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, కామారెడ్డి సహా పలు ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు నడుస్తున్నాయి. ప్రయాణికులు తమ ప్రయాణ ప్రణాళికలకు అనుగుణంగా ఈ రైళ్లను ఉపయోగించుకుని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చునని రైల్వే అధికారులు సూచించారు. టికెట్ బుకింగ్ కోసం రైల్వే వెబ్‌సైట్‌ను లేదా రైల్వే యాప్‌లను ఉపయోగించుకోవచ్చు.

# ఓసి లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం




సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 05: ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం ఓ.సి (ఓపెన్ కాస్ట్)నందు జూన్ 05 గురువారం రోజున ఉదయం 10 గంటలకు జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా పి.ఓ కిష్టారం ఓసి ఎం వి నరసింహారావు హాజరైనారు. ఈ కార్యక్రమంలో కంపెనీ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ బలరాం ఐ.ఆర్.ఎస్ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందేశమును సింగరేణి కిష్టారం ఓసి లోని సింగరేణియులకు వారి కుటుంబ సభ్యులకు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కిష్టారం ఓ.సి పిఓ ఎంవి నరసింహారావు మాట్లాడుతూ ఉద్యోగస్తులందరూ పర్యావరణాన్ని కాపాడడానికి అందరూ తమవంతు కృషి చేయాలని మరియు ప్లాస్టిక్ వాడడం మానేయాలని తెలియజేసినారు. అనంతరం పర్యావరణం మీద క్విజ్ పోటీ నిర్వహించడం జరిగింది. తదుపరి కిష్టారం ఓసి ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఓ ఎంవి నరసింహారావు, ఇన్చార్జి మేనేజర్ బాబు ,ఇన్చార్జి ఫిట్ ఇంజనీర్ వీరప్రసాద్ ,అడిషనల్ మేనేజర్ ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ ఎండి ఫజలుర్ రహమాన్ ,వెల్ఫేర్ ఆఫీసర్ కే శ్రీనివాస్ నాయకులు ఏఐటీయూసీ యూనియన్ నాయకులు భరణి ఐఎన్టీయుసి నాయకులు అప్రోజ్ మరియు ఉద్యోగులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భూ భారత్ రెవెన్యూ సదస్సు



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జిల్లా :భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చే అర్జీదారులతో సౌమ్యంగా వ్యవహరించాలని, చొరవ తీసుకొని వారికి అవసరమైన సలహాలు, సూచనలను అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విజయేందర్ రెడ్డి అన్నారు.జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భాగంగా గురువారం శామీర్పేట్ మండలంలోని పొన్నాల గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సును కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డితో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారంలో ఎలాంటి అలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించి రైతులకు ప్రభుత్వం పై భరోసా కల్పించాలని, భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించాలని అన్నారు. సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే ఆన్లైన్ లో నమోదు చేయాలని, సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆయన సూచించారు. ఈ సదస్సుల ద్వారా రెవెన్యూ రికార్డ్ లను సక్రమంగా నిర్వహించుటకు అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులు ఏవిధంగా ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారని రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అర్జీలను నిర్దేశిత కోడ్లలో నమోదు చేయాలని, రైతులకు సంబందిత డాక్యూమెంట్లను జతచేయాలని తెలియజేయాలన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి అయినట్లు దృష్టికి వస్తే తగిన చర్యలు తీసుకోని, ప్రభుత్వ భూముల పరిరక్షణకై పాటుపడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. అర్జీలు సమర్పించిన ప్రతి దరఖాస్తుదానికి రశీదులు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ తహాసీల్దారు యాదగిరిరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కులగణన పారితోషికాలు



వేంసూరు మన ప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 05:వేంసూరు,జూన్05, మన ప్రజాప్రతినిధి న్యూస్:- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన కులగణన సర్వేను నూటికి నూరుశాతం క్షేత్రస్థాయిలో అంగన్వాడీ టీచర్స్ చేశారు.చేసిన వారికి ఒక్కొకరికి 10 వేల రూపాయల చొప్పున ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన రెమ్యునరేషన్(పారితోషికం) సొమ్ము నెలలు గడిచినా ఇవ్వలేదని,కొన్ని జిల్లాలో ఇచ్చి ఖమ్మంజిల్లా లో,వేంసూరు మండలంలో ఇవ్వలేదని వెంటనే ఇవ్వాలని కోరుతూ గురువారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.కార్యాలయంలో అధికారులు భూభారతి గ్రామ సదస్సులలో ఉండటం చేత కార్యాలయ సిబ్బంది శారద కు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో:- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్,అంగన్వాడీ టీచర్స్హెల్పరస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సింగపోగు జీవమ్మ, వరకా సుశీల,ఎలిజబెత్, శాంతామణి, నాగేశ్వరీ,రమాదేవి,బానోతు లక్ష్మి,గూగులోతు లక్ష్మి, రత్నకుమారి,పార్వతి, కళావతి,ధనలక్ష్మి,యు. మారేసు,జయకుమారి, ఆనందకుమారి,శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డ్ దారులకు జాగ్రత్తలు



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జిల్లా: మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సన్న బియ్యం ఒకే సారి పంపిణీ చేయనున్నందున రేషన్ కార్డ్ దారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విజయేందర్రెడ్డి రేషన్ డీలర్లకు సూచించారు. గురువారం మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామంలోని చౌకధరల దుకాణాన్ని పరిశీలించి డీలరు టోకెన్ వ్యవస్థను అనుసరించాలని, ఎంఎల్ఎస్ పాయింట్ల సమన్వయంతో బియ్యం నిల్వల ముందస్తు స్థానాన్ని అనుసరించాలని సూచించారు. మూడు నెలల కాలానికి ఒకేసారి పంపిణీ చేస్తున్నందున ప్రతి షాపులో తగినంత స్టాకును నిల్వలు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని , సరిపడా స్టాక్ లేని యేడల సత్వరమే సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి, తెప్పించుకోనుటకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కేశవరం గ్రామంలోని వరి కేంద్రాన్ని, ధాన్యం కొనుగొలు కేంద్రాన్ని కూడా తనిఖీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# మేనేజర్ గా బదిలీ....




సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 05 :సత్తుపల్లి పట్టణంలోని జె.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ సేఫ్టీ ఆఫీసర్ రమకాంత్ ప్రమోషన్ పై కేటీకే ఓసి 2 ( భూపాలపల్లి ) ఏరియాకు బదిలీపై వెళుతున్న సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు రజాక్ ఆదేశాల మేరకు జే.వి.ఆర్ ఓసి ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో తీగల క్రాంతి కుమార్ బ్రాంచ్ సెక్రటరీ ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు.తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ సేఫ్టీ ఆఫీసర్ రమాకాంత్ గారు సుమారు మూడు సంవత్సరాలు జే.వి.ఆర్ ఓసి లో సుషి ఇన్చార్జిగా , ప్రస్తుతం సేఫ్టీ ఆఫీసర్ గా ఉంటూ ఉద్యోగులతో కలిసి సంస్థ అభ్యున్నతికి , ఉత్పత్తి సాధనలో కీలకపాత్ర పోషించారు అని తెలియజేశారు. జేవిఆర్ ఓసి లో సేఫ్టీ ఆఫీసర్ గా ఉద్యోగులతో కలిసిమెలిసి , వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ రక్షణతో కూడిన ఉత్పత్తి జే.వి.ఆర్ ఓసి కి నిర్దేశించిన వార్షిక లక్ష్యం ఉత్పత్తి సాధనలో కీలకపాత్ర పోషించారు అని తెలియజేశారు. సుదీర్ఘకాలం కొత్తగూడెం ఏరియా జీకే ఓసీలో విధులు నిర్వహిస్తూ ఉద్యోగుల మన్ననలు పొందారు. అదేవిధంగా జేవిఆర్ ఓసి లో కూడా ఉద్యోగుల మనసులో తనదైన మార్క్ సాధించుకున్నారు అని తెలియజేశారు. పనుల పట్ల నిబద్ధత , అంకితభావం , ఓర్పు , నేర్పు , క్రమశిక్షణ , నిజాయితీ ఆయనలో ఉన్న సద్గుణాలు అని తెలిపారు. భవిష్యత్తు కాలంలో మరింత ఉన్నతమైన పదోన్నతులు అధిరోహించి సంస్థ ప్రగతికి , కార్మిక సంక్షేమానికి చేయూత అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# రైల్వే చక్రబంధంలో సమస్యలు



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ మల్కాజ్గిరి:గౌతమ్ నగర్ ప్రజలకు రైల్వే చక్రబంధం నుండి విముక్తి కలిగించడానికి గౌతమ్ నగర్ రైల్వే గేట్ వద్ద ఆర్ యు బి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం రైల్వే, జిహెచ్ఎంసి, జలమండలి, విద్యుత్, ఆర్టికల్చర్, ప్రాజెక్టు ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవులు గౌతమ్ నగర్ ఆర్ యు బి నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. అధికారులు సమన్వయం చేసుకొని త్వరలో ఆర్ యు బి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. దశాబ్ద కాలంగా నెలకొన్న రైల్వే గేట్ సమస్య నుంచి త్వరలో ప్రజలు విముక్తి చెందుతారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ రవి ప్రకాష్,జలమండలి జిఎం సునీల్ కుమార్, ఏ ఈ నవీన్, జిహెచ్ఎంసి డి ఈ లౌక్య, ఏఈ దివ్య జ్యోతి, టౌన్ ప్లానింగ్ టి పిఎస్ సంగీత, జిహెచ్ఎంసి ప్రాజెక్ట్ డి ఈ సుదర్శన్, ఎలక్ట్రికల్ లైన్మెన్ రమేష్, కన్స్ట్రక్షన్ డి ఈ బాగయ్య, మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ బి ఆర్ ఎస్ నాయకులు మేకల రామ్ యాదవ్, జెఏసి వెంకన్న , మురుగేష్ స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

మనప్రజాప్రతినిధి.// చేర్యాల,జనగామ:తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి వంద రోజుల ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం మరియు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, చెర్యాల మునిసిపాలిటీ పరిధిలోని ఐదు వార్డులలో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించడమైంది మరియు ప్రజలకు తడి పొడి చెత్త మీద అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది మరియు ప్రజలతో కలిసి పెద్ద చెరువు వద్ద మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎస్.నాగేందర్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ, మేఫ్మా ఇన్‌చార్జ్ ఎం .రాజు నేతృత్వంలో, ఈ కార్యక్రమం నిర్వహించబడింది.



# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన


మనప్రజాప్రతినిధి//మేడ్చల్ ఉప్పల్:నాచారం డివిజన్లోని సాయి నగర్లో మిగిలి ఉన్న భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి 5 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించడం అయినది. అలాగే ఇందిరానగర్ వీధి నెంబర్ 11 మరియు 12లల్లో కొత్తగా సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు 25 లక్షల రూపాయలు మంజూరు చేయించడం అయినది. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ పనులకు భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నాచారం డివిజన్లో ఇలాంటి భూగర్భ డ్రైనేజీ సమస్యలు కానీ సిమెంట్ రోడ్ల సమస్యలు లేకుండా డివిజన్ ను ఉత్తమ డివిజన్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని



తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈ కీర్తి మరియు వినీత్ వర్క్ ఇన్స్పెక్టర్ విజయకుమార్ జలమండలి సిబ్బంది మరియు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మరియు ఇందిరానగర్ వాసులు అలాగే సాయి నగర్ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతి

మన ప్రజాప్రతినిధి మెదక్/ చేగుంట, మే 05 :మెదక్ జిల్లా జాతీయ రహదారి 44పై చేగుంట మండలం వడియారం క్రాస్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు ఇద్దరు మృతి చెందారు. మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన తీగల యాదగిరి (49), అతని భార్య తీగల మంజుల (45) తమ సొంత వాహనమైన టీవీఎస్ ఎక్సెల్ పై చేగుంట వైపు వెళ్తుండగా వడియారం క్రాస్ రోడ్ వద్ద హైదరాబాదు నుండి నిజామాబాద్ వైపు వెళుతున్న గూడ్స్ ట్రాలీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో యాదగిరి అక్కడికక్కడే మృతిచెందగా తీవ్రంగా గాయపడ్డ మంజులను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో



చనిపోయినట్లు చేగుంట పోలీసులు తెలిపారు. సంఘటన స్థలాన్ని తూప్రాన్ డిఎస్పి నాగేందర్ గౌడ్, చేగుంట ఎస్సై చైతన్య రెడ్డి, బ్లూ కోర్స్ సిబ్బంది చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మానవత్వాన్ని చాటిన మద్దూర్ పోలీసులు

మనప్రజాప్రతినిధి//చేర్యాల : ట్రాక్టర్ కింద పడిపోయిన వ్యక్తిని రక్షించి ఆసుపత్రికి పంపించిన మానవత్వాన్ని చాటిన మద్దూర్ పోలీసులు గురువారం రోజున మధ్యాహ్నం పన్నెండు గంటలకు లద్నూర్ ఎల్లమ్మ కట్ట వద్ద ట్రాక్టర్ బోల్తా పడి ట్రాక్టర్ కింద ఒక వ్యక్తి చిక్కుకోవడం జరిగిందని 100 డయల్ కాల్ వచ్చిన వెంటనే బ్లూ కోల్ట్స్ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లు దిలీప్ కుమార్, గణేష్ విషయాన్ని వెంటనే ఎస్ఐ మహబూబ్ కు తెలియపరచగా హెడ్ కానిస్టేబుల్ నాగిరెడ్డి, అందరూ కలిసి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని,వెంటనే జెసిబి తెప్పించి ట్రాక్టర్ ని లేపి కింద ఉన్న వ్యక్తి ఎర్రి రాకేష్ రెడ్డి ని వెంటనే అంబులెన్స్ లో జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.



అతనికి ఎలాంటి ప్రాణాపాయస్థితి లేదని గాయపడిన వ్యక్తి ఆరోగ్యం నిలకడగా ఉందని చెప్పారు. క్షణాల్లో సంఘటన స్థలానికి చేరుకొని ట్రాక్టర్ కింద పడిపోయిన వ్యక్తిని రక్షించినందుకు లద్నూర్ గ్రామ ప్రజలు, ఎస్ఐ మహబూబ్,పోలీస్ సిబ్బందిని,అభినందించారు.

# మొక్కలు నాటిన కమిషనర్ వసంత

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్ :మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగముగా ప్రపంచ పర్యావరణ దినోత్సవము ను పురస్కరించుకొని నేడు మునిసిపల్ కార్యలయం నందు కమీషనర్ ఎన్ వసంత మునిసిపల్ అధికారులతో కలిసి మొక్కలు నాటడం మరియు మునిసిపల్ అధికారులకు మహిళా సంఘాల వారికి మరియు సిబ్బందికి మొక్కలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ డి ఇ మాధవ చారి, మునిసిపల్ మేనేజర్ నగేష్ బాబు ,ఆర్ఓ వెంకటేశం,



జూనియర్ అసిస్టెంట్ లు, వార్డు ఆఫీసర్స్ జూనియర్ అకౌంటెంట్ లు, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ సందీప్,మునిసిపల్ సిబ్బంది మరియు మెంఫా సి ఓ భార్గవి మహిళా సంఘాల వారు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి భాద్యత

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్:పర్యావరణ పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ అనేది సామాజిక భాద్యత గలిగిన ప్రతిఒక్కరిపై ఉన్నదని పిపిఏపిఎస్ రాష్ట్ర కార్యదర్శి మోత్కూర్ మల్లేష్ జవహర్ నగర్ ప్రజలకు పిలుపునిచ్చారు. 2025, జూన్-5, గురువారం రోజు, పర్యావరణ పరిశుభ్రత, ఆరోగ్య రక్షణ సమితి(పిపిఏపిఎస్) రాష్ట్ర అధ్యక్షులు అయిన గందమల్ల యాదయ్య అధ్యక్షతన మేడ్చల్, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో గల బాలాజీనగర్, దళిత సంక్షేమ భవనంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సభ సందర్భంగా అవగాహన సదస్సును నిర్వహించారు. మనచుట్టూ ఆవరించుకున్న గాలి, నీరు, వెలుతురులను బట్టి ఉన్న వాతవరణాన్నే పర్యావరణం అంటారని గుర్తుచేశారు. పంచ భూతాలు మనిషి మనుగడకు గుండెకాయ లాంటిదని అన్నారు. ప్రక్రుతిలోని సకల జీవరాశుల పరిరక్షణ పర్యావరణంపైననే ఆధారపడి ఉన్నదని వెల్లడించారు. అటుపర్యావరణ సామాజిక వేత్తలు, మరోవైపు ప్రభుత్వాలు పర్యావరణ పట్ల ప్రజలను అనేక రూపాల్లో చైతన్య పరిచే కార్యక్రమాలు చేపట్టిన, ప్రజలలో ఎలాంటి మార్పు రాకపోగ, ఎప్పుడో జరిగే ప్రమాదాలకు, నష్టాలకు ఇప్పటి నుండే ఎందుకనేలా పెడచెవిన పెడుతున్నారని ఆవేదన చెందారు. రాబోయే తరానికి మంచి సమాజంతో పాటు ఆరోగ్యం, శుభ్రత కల్పించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్లాస్టిక్ వాడకాన్ని నివారించి, పర్యావరణ సమతుల్యత పరిరక్షణకు ప్రతినబూనాలని అన్నారు. గత ప్రభుత్వ హాయంలో క్యాన్సర్ కు దారిచేసే నాటిన జెట్ ప్రో మొక్కలను తొలగించేందుకు తగిన చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈపై కార్యక్రమంలో బివిస్పీ బిర్రు



యాకస్వామి, మహిళా విభాగం సుప్రియరెడ్డి, పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత, బీసి సామాజిక నేత వడ్డెర నర్సన్న, ముస్లిం వెల్ఫే అసోసియేషన్ కమిటీ, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ ఎం.డి.పాషామియా, బహుజన రక్షణ సమితి విజయ్ శంకర్, ఇష్టూ షేక్ షావలి, సందీప్, జి.దాసు, యాదగిరి, కరణ్ తదితరులు పాల్గొని, స్థానిక జవహర్ నగర్ లోని రాంకీ చెత్త డంపింగ్ యార్డు, పవర్ ప్లాంట్ల వల్ల ప్రజలకు జరుగుతున్న నష్టాలను తెలియజేశారు. క్యాన్సర్, గుండె శ్వాసకోశ వ్యాధులు, రకరకాల చర్మవ్యాదులు, మహిళల గర్భస్రావాలు, పుట్టుకతోనే పిల్లలకు అంగవైకల్యం లాంటి తదితర ఆరోగ్య సమస్యలతపాటు ఇళ్ళ గోడల పగుళ్ళకు కారణమవుతున్న డంపింగ్ యార్డు, పవర్ ప్లాంట్లు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఇలా డిమాండ్ చేస్తూ పోరాడిన ప్రజా సంఘాల నాయకులను, కార్యకర్తలను తప్పుడు కేసులకు గురిచేసి, సంవత్సరాల తరబడి కోర్టు చుట్టు తిప్పితూ మనోవేదనకు గురిచేశారని అన్నారు. ఇందులో కొందరు మరణించారని కూడ పేర్కొన్నారు. జాతీయ, అంతర్జాతీయ పర్యావరణ చట్టాలను కాలరాస్తున్న పాలకుల విధానాలే పర్యావరణానికి పేద్ద ప్రమాదంగా దాపురించాయని ఎత్తిచూపారు. పర్యావరణ పరిరక్షణకు పాటు పడవలసిన కొంతమంది అధికారులు, ప్రభుత్వ పెద్దలు అనుసరించిన అవినీతి, అక్రమాలు పరాకాష్టకుచేరి, నేడు భూమి, నీరు, గాలి కలుషితమై సమాజం మొత్తం అపరిశుభ్రత, అనారోగ్యంతో తల్లడిల్లడానికి కారణమైయ్యారని ఎత్తిచూపారు. మరోవైపు మధ్య భారతదదేశంలో అడవిని, అడవిలోని జీవారాశులను, వారి సంప్రదాయాలను, భూమిని, నీటిని పరిరక్షిస్తున్న ఈదేశ పౌరులైన ఆదివాసుల ప్రాణాలను బలిదీసుకుంటున్న భద్రత బలగాల అమానవీయ చర్యలను తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైన పర్యావరణ చట్టాలను అధికారంలో ఉన్న పాలకులు గుర్తించాలని, చట్టబద్ధంగా ఎన్నికనై ప్రభుత్వాలే ఆరోగ్యం, మంచి ఆహారం, నీరు లాంటి సహజ రాశులను ప్రజలకు అందించి, జీవించే హక్కును పరిరక్షించాలని కోరారు. కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి పాటుపడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు హితువు చెప్పారు. మరోవైపు స్థానిక జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఇళ్ళ నుండి సేకరిస్తున్న చెత్తబండ్ల వారికి ప్రభుత్వ అదికారులే డబ్బులు చెల్లించాలని, ప్రజల నుండి డబ్బులు వసూలు చేసే విధానానికి స్వస్థి పలికి తీరాలని డిమాండ్ చేశారు. అప్పుడు మాత్రమే ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్తను విసిరిపడేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకున్నప్పుడే సమస్యకు పరిష్కార మార్గం అని తెలియజేశారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత....

మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ నియోజకవర్గం: మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించండి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పునరు వినియోగమైన వస్తువులను వినియోగించండి పంచాయతీ కార్యదర్శి పల్లె రజిత. సిద్దిపేట జిల్లా చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పంచాయతీ కార్యదర్శి పల్లె రజిత మాట్లాడుతూ... మన ప్రాంతంలో పర్యావరణాన్ని, మన చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవాలని అని అన్నారు. చెట్లను నాటి పర్యావరణాన్ని కాపాడాలి అని అన్నారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. వాడి పారేసిన ప్లాస్టిక్ బాటిల్ లను పువ్వుల



కుడిలగా ఏ విధంగా తయారు చేసి వినియోగించుకోవాలో చేసి చూపించారు అలాగే మోతుకు ఆకులను తీసుకొచ్చి, ఇస్తారా ఆకుల లో భోజనం చేయడం వల్ల సమయం డబ్బు ఆదావుతాయని పండుగలకు, పెళ్లిళ్లకు వీటిని వినియోగించడం వల్ల ఎటువంటి ఉపయోగాలు ఉన్నాయో అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పరిరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వితంతు పెన్షన్‌లు

సదాశివపేట జూన్ 5 ( ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక) :దరఖాస్తు చేసి 3 సంవత్సరాలైనా వితంతు పెన్షన్ లు ఇవ్వని ప్రభుత్వాలు అర్హులందరికీ పెన్షన్లను వెంటనే ఇవ్వాలి. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నర్సిములు డిమాండ్. వితంతువు పెన్షన్ కొరకు దరఖాస్తు చేసుకొని 3 సంవత్సరాలైనా పెన్షన్లు అందక అనేకమంది వితంతువులు ఇబ్బందులు పడుతున్నారని వారికి వెంటనే పెన్షన్లను మంజూరు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సదాశివపేట మండల కమిటీ డిమాండ్ చేస్తుంది.దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం సీనియర్ అసిస్టెంట్ జనార్దన్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక






సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నర్సిములు మాట్లాడుతూ..సదాశివపేట మండలం ఏటిగడ్డ సంఘం గ్రామంలో 15 మంది భర్తలు కోల్పోయి వితంతువులుగా మారారని, దరఖాస్తు చేసుకుని మూడు సంవత్సరాలు అయినా ఎందుకు పెన్షన్లు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వాలు పేరుకే గొప్పలు చెబుతున్నట్టు కనిపిస్తుందని,ఏరు దాటే దాకా ఓడ మల్లన్న ఏరు దాటిన తర్వాత బోడి మల్లన్న అన్న చందంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు వితంతువులకు 2000 నుండి 4000 రూపాయలకు పెన్షన్లను పెంచుతామని గొప్పలు చెప్పినటువంటి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా ఎందుకు అమలు చేయడం లేదని ఎద్దేవా చేశారు. నూతన పెన్షన్ల కొరకు మూడు సంవత్సరాల క్రితం ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్న అర్హులైనటువంటి వారికి స్థానిక ఎంపీడీవో ఆఫీసులలో ఆన్లైన్ చేయలేదని,జిల్లా సంబంధిత ఆఫీసుకు పంపలేదని పై అధికారులు చెబుతున్నారంటే మండల స్థాయి అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఒక బస్తీ లోనే పదుల సంఖ్యలో అర్హులు ఉన్నారంటే గ్రామం, మండలం,జిల్లాస్థాయిలో వేల సంఖ్యలో పెన్షన్ దారులు దరఖాస్తు చేసుకొని ఉంటారని వీరందరికీ వెంటనే పెన్షన్లు అందించకపోతే రాబోయే రోజుల్లో వీరందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి.ఏ షోబు,సుశీల,నర్సమ్మ, అంజమ్మ, శంకరమ్మ, లక్ష్మీ, మల్లమ్మ, నాగమ్మ, సుగుణ, పుష్పమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ అధికారుల నిర్లక్ష్యం రైతు మృతి

సదాశివపేట, జూన్ 5, (ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక ) : గురువారం నాడు సదాశివపేట మండలం అరూర్ గ్రామం శివారులో సర్వేనెంబర్ 214 వ్యవసాయ భూమీ లో పట్లోళ్ల రాజు రెడ్డి %ం/శీ% భీమ్ రెడ్డి వయసు 45 సంవత్సరాలు వృత్తి వ్యవసాయం చేస్తూ కుటుంబం పోషిస్తున్నారు. మా తాత గారు పట్లోళ్ల మాణిక్ రెడ్డి వ్యవసాయ భూమిలో గల బోర్ మోటర్ ను స్టార్ట్ చేయడానికి వెళుచుండగా





అదే పొలంలో గల ట్రాన్స్ఫార్మర్ పక్కన గల కరెంటు పోల్కు గల సపోర్ట్ వైర్ తగిలి కరెంట్ షాక్ తో కింద పడగా అక్కడ ఉన్న మహేందర్ రెడ్డి చూసి మా తమ్ముడు అయిన హరి ప్రసాద్ రెడ్డికి చెప్పగా వెంటనే మేము కుటుంబ సభ్యులతో కలిసి చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా పరిశీలించిన డాక్టర్లు ఉదయం 8:20 నిమిషాలకు మృతి చెందినట్లు చెప్పడం జరిగింది. ఇట్టి విషయంలో కరెంటు తీగల ఇంతకుముందు ఎన్నోసార్లు కరెంట్ అధికారులకు విన్నవించగా వారు పట్టించుకోలేదు మా నాన్న యొక్క మరణం కరెంటు అధికారుల నిర్లక్ష్యం వల్లే సంభవించింది. కావున ఇట్టి విషయంలో తగ్గు చట్టపరమైన చర్యలు తీసుకోగలరని మనవి.

# పర్యావరణ రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

మన ప్రజాప్రతినిధి మెదక్/ నర్సాపూర్ జున్ 05: తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి న్యాయమూర్తి ఎం.హేమలత, జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ వారు ముఖ్యఅతిథిగా విచ్చేసి నర్సాపూర్ కోర్ట్ ఆవరణలో మొక్కలు నాటారు.



**-మొక్కలు నాటడం పెంచడం చర్యల్లో భాగం కావాలి.**

**-నర్సాపూర్ కోర్టు న్యాయమూర్తి ఎం. హేమలత.**

**-మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం.**

**-కోర్టు ఆవరణలో మొక్కలు నాటిన న్యాయమూర్తి ఎం.హేమలత,**

అనంతరం న్యాయమూర్తి హేమలత మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ చిన్నతనం నుండే పుట్టినరోజు కార్యక్రమాలకు శుభ కార్యక్రమాలకు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుతూ పచ్చటి ప్రకృతిని ఏర్పాటు చేసుకుని చెట్ల నుండి వచ్చే ఆక్సిజన్ ప్రాణవాయువుని ఆరోగ్యవంతమైన జీవితాన్ని కొనసాగించాలన్నారు. ప్రతి ఒక్కరూ విద్యార్థిని విద్యార్థులు యువతి యువకులు యువజన సంఘాల నాయకులు మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంపొందించుకుంటూ పచ్చటి చెట్లను పరిరక్షించుకోవాలని అన్నారు, నర్సాపూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మాట్లాడుతూ మొక్కలు నాటి యావత్ మానవాళికి ఆక్సిజన్ ప్రసాదించుటకు ఆరోగ్యవంతమైన జీవితం కొనసాగించుటకు అధిక సంఖ్యలో యువతీ యువకులు మొక్కలు నాటాలన్నారు, పచ్చటి అడవుల పరిరక్షణలో ప్రజలందరూ కంకణ బద్ధులై ఆరోగ్యంవంతమైన జీవితాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి ఎం. హేమలత, అసపూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్ తో పాటు నర్సాపూర్ ఏ.ఎస్.ఐ. మీ అబ్బో హైమత్, సీనియర్ న్యాయవాది ఎండి ఇక్బాల్ అలీ జాఫర్, లీగల్ సర్వీస్ న్యాయవాది సి.హెచ్. స్వరూప రాణి, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్ మధు శ్రీ శర్మ, జాట్రోత్ రవి నాయక్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గోపాల్ రెడ్డి, ఏ. వెంకటేష్, కోర్టు సిబ్బంది, లీగల్ సర్వీస్ సిబ్బంది, ఎక్సైజ్ కానిస్టేబుల్ చామంతి అనిల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం రైతులకు వరం

మనప్రజాప్రతినిధి //మెదక్ కొల్చారం జున్ 05:–జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతం గా ఉన్న భూ సమస్యలు పరిష్కరించేందుకే భూ భారతి ఆర్.ఓ.ఆర్.రికార్డ్స్ ఆఫ్ రైట్స్ యాక్ట్ ప్రవేశపెట్టడం జరిగిందని ప్రతి ఒక్కరూ త ఎ ్ర ని స రి గా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కోరారు.గురువారం కొల్చారం మండలం రంగంపేట గ్రామం భూభారతి రెవెన్యూ సదస్సు కలెక్టర్ సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రైతులతో మాట్లాడారు. భూభారతి విశిష్టతను తెలియజేశారు. హెల్ప్ డెస్కుని వినియోగించుకోవాలని సూచించారు. దరఖాస్తులను నింపడంలో పొరపాట్లు చేయరాదని చెప్పారు. అధికారులు కూడా సంబంధిత లబ్ధిదారులతో



ముందుగా మాట్లాడాలని, వారి సమస్యలు తెలుసుకోవాలని, తద్వారా పరిష్కరించడం సులభతర మవుతుందన్నారు.రికార్డులలో ఉన్న తప్పులను సరి చేయడం జరుగుతుందని లబ్ధిదారులు కూడా సహనం పాటించాలన్నారు. భూభారతిలో ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందని, అందుకు కావలసిన పత్రాలను కూడా సమర్పించాలన్నారు.ఏమైనా సందేహాలు, అపోహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో రెవెన్యూ అధికారులు సిబ్బంది లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

మనప్రజాప్రతినిధి//మెదక్ అల్లాదుర్గ్ 05:–ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి.–జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మండలం సీతానగరం గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న అనంతరం పర్యావరణాన్ని పరిరక్షించడంలో భాగంగా మొక్కను నాటారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ మొక్కలు మానవాళి మనుగడకు దోహదపడతాయని కాలుష్యం నియంత్రించడం ఆహ్లాదకరమైన వాతావరణం అందిస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం జూన్ 5న జరుపుకునే ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఈ సంవత్సరం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేద్దాం అనే నినాదంతో ప్రకటించారని తెలిపారు. పర్యావరణ ప్రాధాన్యత, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలనే అంశాలపై మరింత ఫోకస్ చేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలుగుతున్న నష్టం గురించి వివరించారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలను ఉపయోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల వెల్లువ

మన ప్రజా ప్రతినిధి మెదక్ / నార్సింగి జున్ 05: మండలం లోని శేరిపల్లి గ్రామంలోని రైతు వేదిక లో గురువారం భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యలపై ప్రజలు తహసీల్దార్ కు దరఖాస్తులు అందజేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసి వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ షేక్ కరీం. మాట్లాడుతూ జూన్ మూడో తేదీ నుంచి 12 వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు కొనసాగుతాయని, భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా మొదటి సభలో భీం రావ్ పల్లి లో 60 దరఖాస్తులు రాగా, రెండవ సభ వల్లూరు లో 32 దరఖాస్తులు, మూడో సభ శేరిపల్లి లో గురువారం 67 దరఖాస్తులు అందాయని తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి ఉన్నత అధికారులు తెలిపిన విధంగా సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. శుక్రవారం నర్సంపల్లి లో సదస్సు ఉంటుందని, భూ సమస్యలు ఉన్న




వారు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్, మేఘన, సర్వేయర్ శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్లు శ్రావణ్, నవీన్, బాలయ్య, సిద్ధి రాములు, ఏ.ఎస్.ఓ మల్లేశం, రెవెన్యూ సిబ్బంది మహేష్ ప్రశాంత్, అశోక్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఎస్పీగా డి.వి శ్రీనివాసరావు

**-జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డి వి శ్రీనివాసరావు.**
**-జిల్లా ఎస్పీకి పోలీసు జిల్లా అదనపు ఎస్పి మహేందర్ రెడ్డి స్వాగతం పలికారు**



మనప్రజాప్రతినిధి//మెదక్ జున్ 05: జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డి.వి. శ్రీనివాస్ రావు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ గా శ్రీనివాసరావు పనిచేస్తూ బదిలీలో భాగంగా బదిలీ పై మెదక్ జిల్లా కు వచ్చారు.ఇక్కడ ఉన్న ఎస్పీ ఉదయ్ కూమర్ రెడ్డి మే 31న పదవి విరమణ పొందిన విషయం తెలిసిందే, నూతన ఎస్పీ గారికి జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ గారి ఆధ్వర్యంలో మెదక్ డియస్పి ప్రసన్న కుమార్, తూప్రాన్ డియస్పి. నరేందర్ గౌడ్, సైబర్ క్రైమ్ డియస్పి. సుభాష్ చంద్ర బోస్ ఎఆర్ డియస్పి. రంగా నాయక్, జిల్లాకు చెందిన సీఐలు ,ఎసై లు పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల వెల్లువ



మన ప్రజా ప్రతి నిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట, జూన్ 5 :మండలం లోని కిష్టపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాతమిక పాఠశాల లో గురువారం భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యలపై ప్రజలు తహసీల్దార్ కు దరఖాస్తులు అందజేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసి వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ జూన్ మూడో తేదీ నుంచి 20 వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు కొనసాగుతాయని, భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఉన్నత అధికారులు తెలిపిన విధంగా సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. శుక్రవారం కసన్ పల్లి, అన్నంత సాగర్ లో సదస్సు ఉంటుందని, భూ సమస్యలు ఉన్న వారు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయ భారత్ రెడ్డి, సంతోష్,మేఘన, సర్వేయర్ రవీందర్, జూనియర్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శి , రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు



మనప్రజాప్రతినిధి/రాజన్నజిల్లా తేదీ ,05 ,జూన్ : నకిలీ విత్తనాల విక్రయాలను నివారించడానికి అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. కోనరావుపేట మండలంలోని పలు విత్తన దుకాణాలలో పోలీసులు, వ్యవసాయ అధికారులతో కలసి మండల స్థాయి టాస్క్‌ఫోర్స్ బృందాలు విత్తన దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దుకాణాల్లో సోదాలు చేపట్టినట్లు వివరించారు. ఎలాంటి అనుమతులు లేకుండా రైతులకు విత్తనాలు విక్రయించినా, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసగించినా వ్యాపారుల లైసెన్స్‌లు రద్దు చేయడంతోపాటు కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని టాస్క్‌ఫోర్స్ అధికారులు హెచ్చరించారు. దుకాణాల్లో విత్తన ప్యాకెట్లపై కంపెనీ పేరు, గడువు తేదీ, స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్కులు, సరైన పత్రాలు పరిశీలించినట్లు తెలిపారు. అలాగే వ్యాపారులు విక్రయాలకు సంబంధించిన రికార్డులను తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎక్కడైనా అక్రమంగా ఎరువులు, విత్తనాలు నిల్వ చేసినా, విక్రయించినా తమకు సమాచారం ఇవ్వాలని అన్నారు. నకిలీలపై ప్రభుత్వం కఠినంగా ఉందని, వ్యాపారులు ఎట్టి పరిస్థితిలో నకిలీ విత్తనాలు విక్రయించడం, ఎక్కువ ధరకు అమ్మడం లాంటివి చేయకూడదని స్పష్టం చేశారు.

# ఆర్థిక సహాయం



మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా చేగుంట జూన్ 05:చేగుంట మండలం పులిమామిడి గ్రామానికి చెందిన పంతుల మల్లయ్య, ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి చేగుంట యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్,దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు 50 కేజీ ల బియ్యం అందజేశారు, ఈ కార్యక్రమంలో తీయేటి రా ఘా కృ ష్ణ, కం ర ం వ ం లడ్డు,సతీష్,నాగరాజు,ఎల్లం,స్వామి ం బ ం డ వేణు,రమేష్,శివులు,సాయికుమార్ ప్రవీణ్,శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం


**వేదిక: శ్రీ లక్ష్మీ హయగ్రీవ స్వామి ఆలయ ప్రాంగణం, యాదగిరిగుట్ట**
**అవసరం: ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2025**
**డా. నోముల వెంకటేశ్వర్లు కి ప్రతిష్టాత్మక ఈ సి జి ఎక్సలెన్స్ అవార్డు 2025 ప్రదానం**




మనప్రజాప్రతినిధి//యాదగిరిగుట్ట,:ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రముఖ విద్యావేత్త, మానసిక ఆరోగ్య ప్రచారకుడు, మరియు పర్యావరణ పరిరక్షణ కార్యకర్త డా. నొముల వెంకటేశ్వర్లు గారికి (చరిత్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్, తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు) ఈ సి జి ఎక్సలెన్స్ అవార్డు 2025 బహుమతిగా ప్రదానం చేయబడింది. ఈ అవార్డును శ్రీ గారెత్ విన్ ఓవెన్, బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్, తెలంగాణ %డ% ఆంధ్రప్రదేశ్ వారు అందజేశారు. ఆయన కార్యక్రమం ద్వారా విద్య, మానసిక ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణలో అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. ఈ అవార్డు ప్రదానోత్సవం నవగ్రహ వన ప్రతిష్ఠ మరియు ఇండో–యుకే గ్రీన్ డ్రైవ్ భాగంగా యాదగిరిగుట్టలోని పవిత్ర శ్రీ లక్ష్మీ హయగ్రీవ స్వామి ఆలయం ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు:శ్ర బి. ప్రభాకర్ ఐ ఎఫ్ సి చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, తెలంగాణ ప్రభుత్వం,శ్రీ లక్ష్మికాంతం ఐ ఏ ఎస్ (రిటైర్డ్) మాజీ జెఈఓ, తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీమాన్ ఎన్. లక్ష్మీ నరసింహాచార్యులు ప్రధాన పూజారి, యాదాద్రి ఆలయం శ్రీ ఎం. హనుమంతరావు ఐ ఏ ఎస్ జిల్లా కలెక్టర్, యాదాద్రి–భువనగిరి డా. వెంకటేశ్వర్లు గారు చరిత్ర పఠనాన్ని సామాజిక పరివర్తనానికి సాధనంగా మలిచారు. పాఠశాలలు, కళాశాలలలో మానసిక ఆరోగ్య అవగాహన, పర్యావరణ విద్య, మరియు హవామాన మార్పు–నైతికతలపై కొత్త పాఠ్యాంశాల అభివృద్ధిలో ఆయన క్రియాశీల పాత్ర పలు ప్రశంసలు అందుకుంది. ఈ వేడుకలో డా. సునిత (సైకియాట్రిస్ట్), డా. మురళీధర్ (న్యూరాలజిస్ట్), డా. ఆదిత్య (పెడియాట్రిషన్) వంటి ఇతర ప్రముఖులకు కూడా అవార్డులు అందించబడ్డాయి. ప్రస్తుతం హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న ఆయనను, కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది గర్వంగా అభినందించారు. ఈ అవార్డు వ్యక్తిగత కృషికి గౌరవం కలిగించడమే కాకుండా, తల్లి భూమిని కాపాడటం, మానసిక ఆరోగ్యం పరిరక్షణ, మరియు మూల్యాధారిత విద్యను అభివృద్ధి చేయడం అనే సామూహిక బాధ్యతను గుర్తు చేసింది.




# పాత నేరేడుచర్లలో మట్టి మాఫియా అరికట్టరా



నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక) :- ఊర చెరువు మట్టిని అమ్మేసుకుంటున్న దళారులు నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో గల పాత నేరేడుచర్లలో ఉన్నటువంటి ఊర చెరువు ను కొంతమంది వ్యక్తులు కబ్జా చేయడమే కాకుండా చెరువు కట్ట కున్నటువంటి మట్టిని కూడా తోడేస్తున్నారని మత్స్య శాఖ చైర్మన్ పేర బోయిన వీరయ్య అన్నారు. గురువారం నాడు హంసపత్రిక సమావేశంలో మాట్లాడుతూ పాత నేరేడుచర్ల నందుగల అతిపెద్ద చెరువును చుట్టుపక్కల ఉన్న కొంతమంది రైతులు కబ్జా చేయడమే కాకుండా చివరకు ఆ చెరువు కట్టకుండా కొంతమంది దళారులు మట్టిని కూడా వదిలిపెట్టడం లేదని ఆయన వాపోయారు. రాత్రికి రాత్రి జెసిబి లతో మట్టిని తోలేస్తూ దళారులు వ్యాపారం చేస్తున్నారని, మట్టి ఎక్కడ కనిపించినా, ఎలాంటి పర్మిషన్ లేకుండానే తోడేసుకుంటు, అమ్మేసుకుంటున్నారని ఇలాంటి వారిపై వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.